NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 17-2-2025



## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనాలు వెంటనే విడుదల చేయాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనాలు వెంటనే విడుదల చేయాలి –తపస్ జిల్లా శాఖ డిమాండ్. సమగ్ర శిక్ష ఉద్యోగులు కేజీబీవీ ఉపాధ్యాయులకు వారి న్యాయమైన కోరికలు మరియు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం గత 29 రోజులు ధర్నా కాలానికి వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు పులగం రాఘవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భనేకర్ సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేక రామ చందర్, లక్ష్మీపతి, భాస్కరాచారి, సంతోష్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఉద్యోగులకు, ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు

### ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



ఉమ్మడి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి 16 నీలగిరి వార్త)

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2025 వ సంవత్సరం క్యాలెండరు తన నివాసంలో రాష్ట్ర,ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ఉద్యోగులకు, తగిన ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా నిరుద్యోగులుగా వున్న ఏకైకజాతి అని ఇందు కోసం యువతకు స్కిల్స్,డెవలప్మెంట్ కోసం స్కిల్క్ యూనివర్శిటీని ఏర్పాటు చేశామన్నారు. అత్యధికంగా చేరి లబ్దిపొందాలన్నారు.ముదిరాజులకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్ ,రాష్ట్రఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్, ధనరాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జంగయ్య ముదిరాజ్, సీఐ లు నర్సింగ్,ముదిరాజ్ భాస్కర్ ముదిరాజ్,ఎస్ఐ కృష్ణమూర్తి, ముదిరాజ్, కోశాధికారి మహేష్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ లింభద్రి ముదిరాజ్ పరమేశ్వర ముదిరాజ్ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 16:

మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొన్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సుభాష్ చంద్ర గౌడ్,పండరి గౌడ్,భూమా గౌడ్,బద్రి మల్లేశం అంతోని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సన్నాలకు 500 ఎప్పుడు?

### దేవరకొండ మండల వ్యవసాయ సంఘం కార్యదర్శి పళ్ళ రంగారెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త




రాష్ట్ర ప్రభుత్వం సన్నాళ్లు పండిస్తే బోనస్ గా 500 రూపాయలు ఇస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు సన్న వడ్లను పండించి రెండు మూడు నెలలు కావస్తున్న మార్కెట్ యార్డులలో పండించిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసినప్పటికీ రైతుల ఖాతాల్లో జమ కాలేదని దేవరకొండ మండల వ్యవసాయ సంఘం కార్యదర్శి పల్లా రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను రైతులకు నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. వానకాలం పంట కింద పండించిన వరి ధాన్యానికి దిక్కు లేకుండా పోయిందని తెలిపారు . రైతులు అప్పుల ఊగులోకి పోయే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే ప్రభుత్వం సన్నాలు పండించిన వడ్లకు రసీదులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వం వెంటనే రైతు ఖాతాల్లో సన్నాల డబ్బులు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తెలిపారు.

## నేటి (ఫిబ్రవరి 16) నుంచి రాష్ట్రంలో అతిపెద్ద లింగమంతుల జాతర

**పెద్దగట్టు జాతరకు తెలంగాణనే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు**

**జాతర తొలి ఘట్టం గంపల ప్రదక్షిణతో జాతర షురూ!**

**లింగమంతులస్వామికి అలంకరించే మకర తోరణం తరలింపు**

**జాతర ఏర్పాట్ల కోసం ప్రభుత్వం రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు**

**జాతరలో విద్యుత్ అంతరాయం లేకుండా 9 లొకేషన్లను ఏర్పాటు**



బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

జాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు తెలంగాణలో రెండో అతి పెద్ద జాతరగా పేరుగాంచిన పెద్దగట్టు జాతర ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానుంది. నేటి నుంచి ఐదు రోజులపాటు జరిగే పెద్దగట్టు జాతర సమ్మక్క,సారలమ్మ జాతర తర్వాత అతిపెద్దది.సూర్యాపేట పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై చివ్వెంల మండలం దురాజ్‌పల్లి వద్ద రోడ్డు పక్కనే పెద్దగట్టు గుట్టపై లింగమంతులస్వామి కొలువై ఉన్నారు. ఈ జాతర దాదాపు 250 ఏండ్ల నుంచి జరుగుతున్నట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

**పెద్దగట్టు జాతరకు తెలంగాణనే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు**

పెద్దగట్టు జాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు.ఇది భారతదేశంలోని యాదవుల ఏకైక జాతరగా భావిస్తారు. ఈ ఏడాది జాతరకు దాదాపు 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.అందుకనుగుణంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.

**జాతర తొలి ఘట్టం గంపల ప్రదక్షిణ తో జాతర షురూ!**

లింగమంతులస్వామి జాతర తొలి ఘట్టం గంపల ప్రదక్షిణతో ప్రారంభంకానుంది. సూర్యాపేట మండలం కేసారం గ్రామం నుంచి చౌడమ్మ తల్లి ఉన్న దేవరపెట్టెను తీసుకొని యాదవ కులస్తులు కాలినడకన దురాజ్‌పల్లిలో ఉన్న పెద్దగట్టుకు ఆదివారం రాత్రి చేరుకుంటారు. గంపలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. మెంతబోయిన, గొర్ల, మున్న వంశస్తుల సమక్షంలో రెండు బోనాలు వండి పూజలు నిర్వహిస్తారు. రెండో రోజు బోనాలు, మూడో రోజు చంద్రపట్నం, నాలుగో రోజు నెలవారం, ఐదో రోజు మకర తోరణం ఊరేగింపుతో జాతర ముగుస్తుంది.

**లింగమంతులస్వామికి అలంకరించే మకర తోరణం తరలింపు**

లింగమంతులస్వామికి అలంకరించే మకర తోరణాన్ని సూర్యాపేట గొల్ల బజార్ నుంచి పెద్దగట్టు మీదకు తరలించారు. ఆదివారం రాత్రి లింగమంతులస్వామిని ప్రతిష్టించిన అనంతరం సాంప్రదాయబద్ధంగా మకర తోరణాన్ని స్వామివారికి అలంకరిస్తారు. శనివారం గొల్ల బజార్ నుంచి బేరీలు, కటారులు, కత్తుల విన్యాసాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి మకర తోరణాన్ని తరలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దగట్టు జాతరను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

**జాతర ఏర్పాట్ల కోసం ప్రభుత్వం రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు**

లింగమంతులస్వామి జాతర ఏర్పాట్ల కోసం ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించింది. గుట్ట చుట్టూ శానిటైజేషన్ నిర్వహణకు మున్సిపల్ యంత్రాంగం 8 జోన్లను ఏర్పాటు చేసి మూడు షిఫ్టుల్లో 130 మంది సిబ్బంది చొప్పున 390 మందిని నియమించారు. జాతర ప్రాంతంలో 9 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. 27 మంది డాక్టర్లతో కలిపి మొత్తం 191 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించనున్నారు.

**జాతరలో విద్యుత్ అంతరాయం లేకుండా 9 లొకేషన్లను ఏర్పాటు**

జాతరలో విద్యుత్ అంతరాయం లేకుండా 9 లొకేషన్లను ఏర్పాటు చేసి 110 మంది విద్యుత్ అధికారులు, సిబ్బందితో నిరంతరం పర్యవేక్షించనున్నారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట డిపో నుంచి 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడపనుంది.

## చల్లా లక్ష్మీకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు

### ఆర్యవైశ్యులందరి సహకారంతో ముందుకెళ్తా: చల్లా లక్ష్మీకాంత్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియమితులైన చల్లా లక్ష్మీకాంత్ ను జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్య కమ్యూనిటీలో అనేక సంఘాలు ఉన్నాయని, ఎవరు ఏ సంఘంలో పనిచేసిన ఆర్యవైశ్య మహా సభకు సహకరించాలని అన్నారు. ఆర్యవైశ్యులలో ఏ సమస్య లున్న సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. పదవులను స్వీకరించడంతో బాధ్యతలు మరింతగా పెరుగుతాయని అన్నారు. అందరూ ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం చల్లా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆర్యవైశ్య ప్రముఖులందరి ఆశీర్వాదం, అంగీకారంతోనే పదవి చేపట్టినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు అందరి సహాయ సహకారాలు, సూచనలతో ముందుకు సాగుతూ ఆర్యవైశ్య సంఘ బలోపేతానికి, పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కర్నాటి కిషన్, మీలా మహదేవ్, మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, బొమ్మిడి లక్ష్మీ నారాయణ, బండారు రాజా, వెంపటి సురేష్, గట్టు శ్రీనివాస్, ఈగ దయాకర్, కక్కిరేణి చంద్ర శేఖర్, రాచర్ల కమలాకర్,తప్పి గాంధీ, మొరిశెట్టి ఉపేందర్, దేవరశెట్టి సత్యనారాయణ, స్వామి బుచ్చయ్య, ముప్పారపు నాగేశ్వరరావు, పోతుగంటి వెంకటేశ్వర్లు, కర్నాటి రవికుమార్, శ్రీకాకుళపు, చలపతిరావు, బెలిదే శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, మొరిశెట్టి కోటేశ్వర రావు, యామ ప్రభాకర్,చల్లా లక్ష్మీప్రసాద్, పబ్బా ప్రకాష్, బోనగిరి భాస్కర్, పైడిమర్రి కేశవులు, చల్లా లక్ష్మయ్య, కర్నాటి వంశీ, వంగవేటి రమేష్, ఉప్పల రమేష్, గుండా వెంకన్న, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మనం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

**పడమటిపల్లి జడ్పీహెచ్ఎస్ మనం మనబడి ఫౌండేషన్ ను అభినందించిన దేవరకొండ ఎమ్మెల్యే**

**మనం మనబడి ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు**

**ఇలాంటి పూర్వ విద్యార్థులు ఉండడం పాఠశాల అదృష్టం**

**లక్షలాది రూపాయలతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు**

**ఇప్పటికే పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

**అన్ని కార్యక్రమాలను గమనిస్తున్న ఎమ్మెల్యే**

**గ్రామ ,పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సేవలు వెలకట్టలేనివి**



**50 వసంతాల ఉత్సవాలకు ముందుకు వెళుతున్న మనం మనబడి ఫౌండేషన్**

**గ్రామీణ ప్రాంత విద్యార్థుల చైతన్యం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని పడమటిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పూర్వ విద్యార్థులు మనం మనబడి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న లక్షలాది రూపాయలతో చేస్తున్న అభివృద్ధి సేవా కార్యక్రమాలు అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మనం మనబడి ఫౌండేషన్ 2025 క్యాలెండర్ను ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు గత కొంతకాలంగా చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీలాంటి విద్యార్థులు ప్రతి గ్రామంలో ముందుకు రావాలని పాఠశాల అభివృద్ధికి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళాకృతి ఫౌండేషన్ భూభనేశ్వరి ఆధ్వర్యంలో చిన్నారులచే నృత్య ప్రదర్శన






శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హైదారాబాద్ నగరంలోని ప్రముఖ డ్యాన్స్ అకాడమీ కళాకృతి డ్యాన్స్ కళా తరంగిణి పేరుతో కళాకృతి పాండేషన్ వ్యవస్థపక రాలు భూభనేశ్వరి బారిక్ ఆధ్వర్యంలో 25 - 02 - 2025 శని వారం నాడు శిల్పారామం శిల్పా కళా వేదిక మండపంలోచిన్నారులచే కూచిపూడి నృత్య ప్రద ర్శణ జరిగిందని ఆ సంస్థ అధ్యక్షురాలు భూభనేశ్వరి తెలిపారు ఈ కార్యక్రమానికి మఖ్య అతి దులుగా హెడ్ ఆఫ్ ఇండియన్ హిస్టరి కల్చర్ డా. వనజా ఉదయ్ గెస్ట్ ఆఫ్ ఆనర్ కూచిపూడి గురువు డా. కిరణ్మయి బోనాల హాజరైనారని అలిపారు. చిన్నారుల. నృత్య ప్రదర్శణ చూసి ప్రేక్షకులు మంత్ర ముగ్దులైనారని తెలిపారు.

# అంగరంగ వైభవంగా హైటెక్స్‌లో రాగం వారి వివాహ మహోత్సవం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ సుజాత యాదవ్ దంపతుల ప్రధమ కుమారుడు రాగం అనిరుద్ యాదవ్, జాగృతి సాయి వివాహం హైదరాబాద్ లోని హైటెక్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం 8.19 నిమిషాలకు ఈ జంట మూడుముళ్ల బంధంతో ఒకటి అయ్యారు. హైదరాబాద్ హైటెక్స్‌లో వివాహమహోత్సవ వేడుకకు రాజకీయ నాయకులు ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు,ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులంతా విచ్చేసారు. పారిశ్రామిక దిగ్గజాలు ఈ వేడుకకు హాజరవుతుండడంతో భారీగా రక్షణ వలయాల్ని కూడా ఈ వేడుకల్లో ఏర్పాటు చేశారు. వేకువజాము 7 గం.ల నుంచే హైటెక్స్‌లో అతిధులతో పరిణయం హడావుడి మొదలైంది. ప్రముఖులంతా ఈ వివాహానికి హాజరయ్యి...వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియచేశారు. రాగం నాగేందర్ యాదవ్ వివాహానికి వచ్చిన ప్రముఖులను అందరినీ పలకరిస్తూ వివాహ వేడుకను అందంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులతో పాటు ఆయన అభిమానుల భారీ సంఖ్య రాకతో సందడి నెలకొంది. వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపి రఘునందన్ రావు , ఎంపి కొండా విశ్వశ్వర్ రెడ్డి , పిఏసీ చైర్మెన్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , ఎంపి అనిల్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ , మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి , జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి , మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి హన్మంత్ రావు , పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఎంబిసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ మన్నే సతీష్ , ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ చైర్ పర్సన్ శివసేన రెడ్డి , తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ఇతర పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# నేడు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులు హెల్ప్ డెస్క్ ద్వారా స్వీకరణ

**ఎమ్మెల్సీ ఎన్నికల విధులు కేటాయించిన వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 16:

మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజావాణి కార్యక్రమం పై కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధుల్లో నిమగ్నమై ఉన్నందున అధికారులు ప్రజావాణికి అందుబాటులో ఉండరని తెలిపారు.ప్రజలందరూ ఈరోజు కలెక్టరేట్ కార్యాల యంలో హెల్ప్ డెస్క్ లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలన్నారు.

# నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం: రవీందర్ యాదవ్

**సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు**

**అన్ని డివిజన్ లల్లో పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరాలు, అన్నదానం**

**కార్యక్రమాలను విజయవంతం చేయాలని రవీందర్ యాదవ్ విజ్ఞప్తి**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



నేడు భారాస అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ పిలుపు నిచ్చారు. జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈనెల 17న కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని రవీందర్ యాదవ్ కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని చాటాలని తెలిపారు. పార్టీ శ్రేణులు ఎవరికి తోచిన విధంగా వారు ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆలయాలు, చర్చిలు, మసీదులు, గురుద్వారాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించాలన్నారు. వృక్షార్చన పేరుతో ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటే భారీ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరు పాల్గొనాలని రవీందర్ యాదవ్ కోరారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధ్యమైందని, పదేళ్ల కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అందరికి తెలిసిందేనన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస విజయం తథ్యం అన్నారు. మరోసారి కేసీఆర్ అధికారంలోకి రాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

# హెచ్-సిటీ పనులకు స్థల పరిశీలన చేసిన కమిషనర్ ఇలంబర్తి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



హైదరాబాద్, ఫిబ్రవరి16: శేరిలింగంపల్లి జోన్ లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి స్థల పరిశీలన చేశారు. ఇంటర్ డిపార్ట్మెంట్ కన్వర్జెన్సీ పర్యటనలో భాగంగా హెచ్ఎండిఎ, వాటర్ వర్క్స్, టియస్ఐఐసి పోలిస్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలన చేసారు. వారితో పాటుగా జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ప్రాంతాల్లో ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసారు. హెచ్-సిటీ ద్వారా ప్రతిపాదించిన ఫ్లై ఓవర్లు,రోడ్డు విస్తరణతో పాటుగా జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనుల ప్రతిపాదన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. జంక్షన్ వద్ద హెచ్-సిటీ ప్రతిపాదన పనుల వద్ద యుటిలిటీ తొలగింపుతో పాటు స్థల సేకరణకు చర్యలు తొందరగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ బస్సులో ప్రయాణించి ప్రతిపాదిత పనుల వద్ద ఆయా శాఖలకు సంభందించిన యుటిలిటీ విద్యుత్, వాటర్ వర్క్స్, టెలిఫోన్ వైర్లు వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కోరారు. హెచ్-సిటీ పనుల టెండర్ ప్రక్రియ తుది దశలో ఉన్న నేపథ్యంలో పనులను కొనసాగించేందుకు యూటిలిటీలు తొలగింపు చర్యలు ముమ్మరంగా తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆయా హెచ్ ఓడి లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటి పనులను ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన పనులైన ఖాజాగూడ జంక్షన్, సీపీ ఆఫీస్ గచ్చిబౌలి జంక్షన్, త్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్, కాంటినెంటల్ జంక్షన్, డిఎల్ఎఫ్ రోడ్డు మజీద్ బండ (బొటానికల్ గార్డెన్), చందానగర్ రైల్వే స్టేషన్, లింగంపల్లి ఫ్లైఓవర్, శ్రీదేవి టాకీస్ గంగారం రోడ్డు, ఆల్విన్ ఎక్స్ రోడ్ తదితర ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసిన జిహెచ్ఎంసి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, జాయింట్ సి పీ డెవిస్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, టియస్ పి డి సి ఎల్ అధికారులు శేఖర్, పాండ్యన్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, వేణు గోపాల్ రెడ్డి, టి యస్ ఐ ఐ సి ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, జోనల్ సి పి, ఏ సి పి, ప్రాజెక్టు ఈ ఈలు, డిప్యూటీ ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి గ్రామంలో ఘనంగా అంబరీశ్వర స్వామి ఉత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో అంబరీశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు పూజా కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఆలయంగా అంబరీశ్వర స్వామిని ఆలయం నిర్మించడంలో దాతల సహకారంతో గ్రానైట్ రాయితో నిర్మించిన ఆలయం వందేళ్లుగా చెక్కుచెదరగా ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి తెలిపారు అంబరీశ్వర ఆలయం వద్ద తండోపతండాలుగా ప్రజలు వచ్చి ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. చక్కటి వాతావరణంతో ఆలయ వార్షికోత్సవాలు మూడో రోజు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు జంగం శివకుమార్ ప్రవీణ్ గ్రామ పురోహితులు రమేష్ జోషి మరియు వేద పండితులు శ్యాంప్రసాద్ శర్మ రాఘవేంద్ర శర్మతో పాటు ఇతర వేద పండితులు ఆధ్వర్యంలో వివిధ ఆత్మీయ కార్యక్రమాలు చేశారు. వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం రోజు విగ్రహ ప్రతిష్టాప ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాలు మరియు మంగళవారం రోజున సాయంత్రం ఐదు గంటలకు అగ్గి గుండాల కార్యక్రమం ఉంటుందని భక్తులు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఆలయంలో ఒకటి అంబరీశ్వర స్వామి ఆలయం భూంపల్లిలో వెలిసింది దాతల సహకారంతో నిర్మాణం పూర్తి చేసుకొని ఐదు రోజులపాటు అంబరీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి గ్రామస్తులు తెలిపారు. ఇంకా రెండు రోజులపాటు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి తెలిపారు భక్తులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన ఉడుత రాజు కుటుంబానికి సహాయం చేసిన తోటి డ్రైవర్లు



కూకట్ పల్లి ఫిబ్రవరి 16 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ఉడుత రాజు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి డ్రైవర్లు తమ వంతు సహాయంగా ముందుకు వచ్చి 50 కిలోల బియ్యం సహాయం చేశారు. ఈ సందర్భంగా గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు మాట్లాడుతూ ఉడుత రాజు అందరితో కలివిడిగా ఉంటూ మన మధ్యలో ఈరోజు లేకపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలం రాజు కొలగాని రాజు మేడ రాజు న్యాతకానీ ఇంద్రసేన బస్కే మొగిలి పోతరాజు నాగరాజు ఆర్షం పాణి దుండి చిరంజీవి ఉడుత రమేష్ ఆర్షం ఆనంద్ నామసాని ప్రశాంత్ కలకోటి ప్రశాంత్ సిద్ధ సంప త్ ఉ డుత సురేందర్ ఓదెల దేవేందర్ ఆర్షం పోశాలు మానగాని రమేష్ తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేలో నమోదు చేసుకొనివారు ఎంపీడీవో, మున్సిపాలిటీ కేంద్రాల్లో సమాచారం అందజేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 16:



మెదక్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిన్న (ఆదివారం) ఐనప్పటికి ప్రజా పాలన సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాది,రాజకీయ కుల సర్వేలో పాల్గొనని వాళ్లకు మరొక అవకాశం కల్పించామ న్నారు. టోల్ ఫ్రీ,ప్రజాపాలన సేవా కేంద్రాలు,ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసి సమర్పించడం ద్వారా పాల్గొన వచ్చని తెలిపారు. ఎంపీడీవోలకు సూచనలు చేస్తూ తెలంగాణ లో తొలిసారి చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాది,రాజకీయ కుల సర్వేలో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే కొరకు అవకాశం ఉంటుందని, ఈ నెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పిస్తామని, ఇందుకు గాను టోల్ ఫ్రీ,నెంబర్ 040 21111111 కు ఫోన్ చేయవచ్చు అని లేదా ఎంపీడీవో,మున్సిపల్ ఆఫీసు లో ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా లేదా ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపిన తరువాత వాటిని ప్రజాపాలన కేంద్రాలలో ఇచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈరోజు నుండి 28 వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయని తెలిపారు. ఈ ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ఈ అవకాశాన్నిఇంతకు ముందు సర్వేలో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట మెదక్ ఎంపీడీవో రఘు,సంబంధిత పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# భద్రాచలం గ్రామపంచాయతీలో ప్రజా పాలన సేవా కేంద్రం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఈరోజు నుండి అనగా 16-2-2025 నుండి 28-2-2025 వరకు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ యొక్క అవకాశాన్ని భద్రాచలంలో నివసిస్తున్నటువంటి అందరూ దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీ ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

# గ్రాడ్యుయేట్స్, పట్టభద్రుల ఎన్నికల బంగారు భవిష్యత్

**గెలుపు కోరిన ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్,**

**గొల్లపల్లి సాయగౌడ్ గౌడజన హక్కుల పోరాట సమితి**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 16:

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెదక్ నిజాంబాద్,అదిలాబాద్ కరీంనగర్ జిల్లాల నాయకుల సమక్షంలో పట్టబద్రుల ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కోరిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించి విత్ డ్రా నామినేష న్ ఫామ్ ను అందజేసిన సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ సిద్దిపేట,ఓయూ పీజీ కాలేజీలో మెదక్,నిజాంబాద్,అదిలాబాద్ కరీంనగర్,జిల్లాలలో గ్రాడ్యుయేట్స్ యొక్క పరిస్థితులు తినడానికి తిండి లేక,సరైన మౌలిక వసతులు లేక బాధపడుతున్న పట్ట భద్రుల యోగక్షేమాల కోసం తేదీ 10 ఫిబ్రవరి రోజున కరీంనగర్ జిల్లాలో స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేయుటకు నామినేషన్ విజయవంతంగా దాఖలు చేయడం జరిగింది. అదే విధంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి నాయక త్వా న్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పట్టభద్రుల సంక్షేమం కోసం ఉపయోగించు టకు అహర్నిశలు పట్టభద్రుల సమస్యలు పరిష్కరించుటకు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డినీ గెలుపు కోసం విత్ డ్రా చేసిన నామినే షన్ పత్రాన్ని తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జయ ప్రకాశ్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్, నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందు కు 4 ఉమ్మడి జిల్లాల పర్యటన కొనసాగిస్తామని అందుకు పట్టభద్రులు అందరూ ఏకతాటిపై ఐక్యతతో కాంగ్రెస్ పార్టీని బలపరిచి మెదక్, నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికలో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ గొల్లపల్లి సాయ గౌడ్, ఎమ్మార్పీ ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మాదిగ,సోషల్ మీడియా ప్రచారకులు జయరాజ్, అడ్వైజర్ వాడి రామన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**
మల్లాపురం గ్రామానికి చెందిన మైనంపాటి రాణి – వెంకట్ రెడ్డి గార్ల కూతురు వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం కొండమల్లేపల్లి నందు గల జనప్రియ గార్డెన్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే



**మీరగిరి వార్త, కొండమల్లెపల్లి:**
పెద్ద అడిచర్లపల్లి మండల మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటిసి కీ.శే. జెట్టమోని అంజయ్య యాదవ్ – ఈదమ్మ గార్ల కూతురు వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు చిలకమర్రి ప్రేమ్ గార్డెన్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్.
ఈ కార్యక్రమంలో %ూాజం% చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, నల్గొండ సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ రైల్వే స్టేషన్ సమీపంలో సాంఘిక సంక్షేమ బాలికల పారశాల, జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 16:**
మెదక్ జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ,సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు,రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలో మెనూ పగడ్బందీగా అమలు చేయడం హర్షనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపా రు.అనంతరం ఆదివారం మెదక్ మండలంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల,జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా కలెక్టర్ వంట కొరకు వినియోగిస్తున్న కూరగాయ లను,పప్పు దినుసులను పరిశీలించారు.అనంతరం విద్యార్థినీలతో మాట్లాడారు. భోజనం రుచికరంగా ఉంటు న్నదా,మెనూ ప్రకారం పెడుతు న్నారా అని అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్నిసంక్షేమపాఠశాలలు వసతి గృహాల్లో మెనూ సమర్థవంతంగా అమలవు తుందని తెలిపారు.
విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ,మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన,సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు.క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాలు ప్రశ్నలతో సమాధానాలు రాబట్టగా విద్యా నైపుణ్యాలు మెరుగుపడుతున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.సమయానికి ఆహారం,నిద్ర అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు.తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు సంబంధించి సిబ్బంది పాల్గొ న్నారు.

## రిజర్వేషన్ పేరుతో ఎన్నికలని వాయిదా వెయ్యటం సరి కాదు జూలకంటి రంగారెడ్డి

**నీలగిరి వార్త గరిడేపల్లి:**
రిజర్వేషన్ పేరుతో స్థానిక ఎన్నికలు వాయిదా వెయ్యటం సరైన పద్ధతి కాదని సిపిఎం పార్టీ మిర్యాలగూడ మాజీ శాసన సబ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు ఆది వారం మండల కేంద్రం లోని యం ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లడుతూ పాలక వర్గం రద్దు అయి సంవత్సరం దాటుతున్న ఎన్నికలు జరగ పోటం మూలాన గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉందని దీనితో గ్రామాలు సమస్య ల వలయంలో కొట్టుమీట్టు ఆడుతున్నాయని అధికాకా రానున్నది వేసవి కాలం కాబ్బటి ప్రజా ప్రతినిధులు లేకుండా గ్రామాల్లాలో నీటి ఏద్దడిని ఎలా నివారిస్తారో ప్రభుత్వం ఒకసారి ఆలోచన చెయ్యాలని అన్నారు ప్రత్యేక అధికారుల పాలనలో రాష్ట్రం కుంటూ బడే విదంగా ఉందని వెంటనే అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి రిజర్వేషన్ సమస్య పై సుదీర్ఘ చర్చ జరిపి ఎన్నికలకు నిర్వహించాల్సిన అవసరం ఉ ఒదన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని హామీలు అమలు చెయ్యక పోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్తున్నారని అన్నారు వెంటనే హామీలు అమలు చేసి పేద సబ్బండా వర్గాలకు న్యాయం చెయ్యాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం పెదలపై కపట ప్రేమ చూపిస్తుంది అని మొన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇందుకు ఉ దాహరన అన్నారు పేద మధ్య తరగతి వాళ్ళమీద అనేక రాకలైన టాక్స్ లు వేసి కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతు న్నది అని అన్నారు జి యస్ టి పేరుతో పన్ను వసూల్ చేసే




కేంద్రం వాళ్ళకి అందాల్సిన ఫలాలను మాత్రం ఉన్నత వర్గాల జేబులు నింపుతున్నది అని ఆవేదన వ్యక్తం చేసారు ఇందుకోసం కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 18 19 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన లు నిరసన కార్యక్రమలకు పిలుపు పిలుపునిచ్చుమని ఇట్టి కార్యక్రమం లో వామపక్ష పార్టీలే కాకుండా వామపక్ష భావజాలం ఉన్న వారు కూడా పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు మండల కార్యదర్శి ఎస్కె యాకూబ్ జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ మండల కమిటీ సభ్యులు తుమ్మల సైదయ్య బి శ్రీనివాస్ జుట్టుకొండ మట్టయ్య ఎల్లవల నారాయణ ఆకుల అరవిందు పెదపూలు వెంకయ్య సైదులు.

## తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శివ స్వాముల పూజలు



**చండూరు నీలగిరి వార్తా ప్రతినిధి ఫిబ్రవరి 16:**
చండూరు మండలంలోని తుమ్మలపల్లి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో గట్టుపల్ మండలం తెరటుపల్లి పెద్దమ్మ గుట్ట సన్నిధానంలో ఉన్న శివ దీక్ష స్వాములు పురాతన చారిత్రాత్మకమైన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం గురు స్వాములు వర్కాల అశోక్ స్వామి ఆధ్వర్యంలో శివ స్వాములు సందర్శించుకున్నారు. శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వార్లను పంచామృతాలతో అభిషేకించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో అష్టోత్తర శతనామ పూజలు మారేడు బిల్వపత్రితో బిల్వాష్టకాలతో పూజలు ఘనంగా జరుపుకున్నారు. స్వామివారికి నైవేద్యాన్ని నివేదనంగా సమర్పించి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి భావాలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, శివానుగ్రహంతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండేలా శివుని అనుగ్రహం పొందడానికి శివ దీక్ష మాలధారణ ఎంతగానో ఉపయోగపడుతుందని గురుస్వాములు ఈ



సందర్భంగా తెలిపారు. అనంతరం స్వామివారి ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదాన్ని స్వాములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, శివ స్వాములు మల్లిగె పెద్దులు స్వామి, మల్లిగె ఆంజనేయులుస్వామి, బోయ పల్లి పెద్ద మల్లయ్య స్వామి, అచ్చిని శ్రీశైలం స్వామి, పంకెర్ల ఉ పేందర్ స్వామి, గిరి వెంకటేష్ స్వామి, మండలి శేఖర్ స్వామి, కట్ట యాదగిరి స్వామి, పంకెర్ల రమేష్ స్వామి, పాలకూరి వెంకటేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**
రాఘవ నిలయం (రెడ్డి సత్రం) నందు మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కూనవరం రోడ్డు పాతగుండాల జాతీయ రహదారి 30 భద్రాచలం నుండి 4 కిలోమీటర్ల దూరంలో రోడ్డు సమీపంలో 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలను ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే – గౌ,, డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు పట్టణ ప్రముఖుల. ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.
స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేసే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో మహిళలు పిల్లలు జంటలు జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలిసినవారు వారి ద్వారా వారు బంధువులకు కూడా తెలియపరిచేలా చేయాలని ప్రజలని కోరారు. మహిళల కొరకు సుమంగళి యాగం. కుంకుమార్చన.. కార్యక్రమం ఉన్నది, అలాగే విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. ప్రతిరోజు కూడా యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చని భక్తులని కోరారు. 12 రోజులు కూడా విశేషమైన యజ్ఞం జరుగుతుందని అందులో తమ తమ వంతుగా అక్కడికి విచ్చేసి విశేషమైన సేవలను కూడా అందించవచ్చని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని స్వామీజీ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకాచార్యులు పీతాంబరం రఘునాథ చార్య స్వామి, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు. నాయకులు , వెంకటరెడ్డి,%వా% వెంకటేశ్వర్లు, దార బాలాజీ, అష్ట లక్ష్మీ వైభవ దీపిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు జారీ చేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలి

### కులగణనలో బీసీలకు అన్యాయం.

### వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే కు వినతి

**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో 16**
పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎస్సి,ఎస్టీ,బీసీ, క్రిస్టియన్ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రమణ(బాస్కెట్ బాల్ రమణ),రాకం శ్యామ్ బాబు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ వచ్చారు.ఆదివారంఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి వినతిపత్రం అందజేసి కార్యక్రమం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే ఎక్కువగా ఉన్న బీసీ లను తక్కువ చూపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మరోసారి రీ సర్వే నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం జనాభా సర్వేలో బీసీల పై వివక్ష చూపడం తగదని ఆకులగాంధీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## టీటీడీ బోర్డు వివరణ ఇవ్వాలి

### ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్ తూముల వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.**



గత డిసెంబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు టి టి డి బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫారస్ లేఖలను ఆమోదిస్తామని అధికారపరంగా ప్రకటించారని అమలు చేయడం లేదనిఆర్ట్ అఫ్ లివింగ్ ఆర్గనైజర్ తూముల వెంకటేశ్వర్లు అన్నారు .ఆదివారం సాయంత్రం విలేఖర్ల తో మాట్లాడుతూ వారి ప్రకటన తో తెలంగాణ రాష్ట్రంలోని కొందరు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పలువురు భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో దైట్కట్కవ దర్శనం కోసం లెటర్లు ఇవ్వగ తిరుమలలోని జెఇఒ కార్యాలయంలో కొందరివి ఆమోధించి మరి కొందరివి తిరస్కరిం చారు. భక్తులను గందరగోళానికి టీటీడీ బోర్డు గురిచేసింది.దీనితో తెలంగాణ మంత్రులు ప్రజాప్రతినిధులు భక్తులకు లేఖలు ఇవ్వడం నిలిపి వేశారు .దీని పై ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి, టీటీడీ బోర్డు చైర్మన్ బి. ఆర్ నాయుడు మరియు సభ్యులు వెంటనే వివరణ ఇవ్వాలని గతంలో జరిగిన ఒప్పందం ప్రకారంతగిన జీ వో లు ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలనీ అయన విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశం లొ ఆర్ట్ అఫ్ లివింగ్ టీచర్ లూ, ఆర్గనైజర్ లు ఎస్ జయప్రతాపరెడ్డి బోనాల శ్రీనివాస్ రాధిక, తూముల గిరిజ నాగరాజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి లకు ఓటేసి గెలిపించాలి

### ప్రచారంలో తిరిగిన రాష్ట్ర నాయకులు ముఖ్యఅతిథి డాక్టర్ మురళీధర్ గౌడ్





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 16:**
మెదక్ పట్టణంలోని సాయి నగర్ కాలనీలో ఎమ్మెల్సీ టీచర్ అభ్యర్థి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి గోదావరి అంజిరెడ్డి లకు ఓట్లు అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి గుర్తులు అలాగే ఎన్నికల్లో భాగంగా టీచర్స్ అభ్యర్థి కొమురయ్య గ్రాడ్యుయేట్ అభ్యర్థి అంజిరెడ్డిని అభ్యర్థుల ఎన్నికల ప్రచారం మెదక్ పట్టణంలో సాయినగర్ కాలనీలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు డాక్టర్ మురళీధర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వీణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్ ఎల్ ఎన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మధు,కల్కి నాగరాజ్, రాజు, వీణ,శివ,సంగీత,అల్లం మధు, ఆంజనేయులు ,భానుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజు కూడా క్లాసులు నిర్వహిస్తున్న కొన్ని ప్రైవేట్ స్కూల్స్...

### వాళ్లకు నిబంధనలతో పనిలేదు...

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**
ఆదివారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ స్కూల్స్ కైనా సెలవు, కానీ భద్రాచలంలో కొన్ని ప్రైవేట్ స్కూల్స్కి అది వర్తించదట... వాళ్ళ ఇష్టం వాళ్ళదేనంట...టెన్త్ క్లాస్ పేరిట ర్యాంకుల పేరిట కార్పొరేట్ స్కూల్ గొప్పల కోసం ఆదివారం కూడా క్లాసుల నిర్వహణ... పట్టించుకోని అధికారులు...ఆదివారం ఇంటిదగ్గర ప్రశాంతమైన వాతావరణంలో ఉండవలసిన పిల్లలు ఆదివారం కూడా క్లాసులకు వెళుతూ బయటికి చెప్పలేక మనోవేదనకు గురవు తున్నారు? విపరీతమైన ఒత్తిడికి లోనవుతున్నారు? ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సెలవ రోజులలో నిర్వహించే ప్రైవేట్స్కూళ్లపై చర్యలుతీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

## దివ్యాంగుల ఆరువేల పింఛన్ వెంటనే అమలు చేయాలి



**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలో ఒకటైన వృద్ధులకు 4000 దివ్యాంగులకు 6000 పింఛన్ పెంచుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం దాటినా కూడా వీటిపై స్పందించకపోవడం దారుణమని భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నం సత్తిబాబు అన్నారు. కొత్త పింఛన్లు రాక పాత పింఛన్లతోనే దివ్యాంగులు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవి గీత కార్మికులు అనేకమంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్త పింఛన్లు ఎప్పుడు పెంచుతారా అని ఎదురుచూస్తున్నారని తక్షణ%శీ% కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్ల కోసం సైట్ ఓపెన్ చేసి కొత్తవారికి పాత లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు తక్షణం పెంచే విధంగా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని లేదంటే రానున్న పంచాయతీ ఎలక్షన్లో ఓట్లు భారీగా చీలిపోయే అవకాశం ఘోరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రమేష్, మదెల లక్ష్మయ్య, బద్దా శీను, కృష్ణ చైతన్య, ఆనంద్, దుర్గాప్రసాద్, కృష్ణకుమారి, రాజేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

